**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:26.04.2026** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశంలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంలో దేశ ప్రజలందరూ మమేకం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మన్ కీ బాత్ 133వ సంచిక లో ప్రధానమంత్రి ఈ రోజు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.
2. వికసిత్ భారత్ 2047 సాకారానికి జనగణన ముఖ్య భూమిక పోషిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. ప్రజావాణి సేవలను మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలకు విస్తరింప చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
4. రాష్ట్రంలో పెట్రో , డీజిల్, ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని, వీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ పేర్కొంది.

..........................................................

**మన్ కీ బాత్**

దేశ పురోగతిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కీలక భూమిక పోషిస్తోందని, ఈ విజ్ఞానం వివిధ రంగాలకు చేరువ కావటం ద్వారా మనదేశం ప్రగతి పథంలో పయనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటలను దేశ ప్రజలతో పంచుకొనే మన్ కీ బాత్ 133వ సంచిక లో ఈ రోజు ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు. శాస్త్రవేత్తలు, పౌర

అణు కార్యక్రమాన్ని విస్తృతం చేయటం వలన దేశ పారిశ్రామికాభివృద్ధికి, ఇంధన రంగానికి, ఆరోగ్య సంరక్షణకు ఎన్నో ప్రయోజనాలు చేకూరాయని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ 1.........**

దేశంలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమం కేవలం ప్రభుత్వ నిర్వహించే ప్రక్రియ కాదని, ఇందులో దేశ ప్రజలందరూ మమేకం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతి పెద్ద జనగణన గా దీనికి ఎంతో ప్రత్యేకత ఉందని పూర్తిగా డిజిటల్ మాధ్యమం ద్వారా నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఇందులో ప్రజలు ఇచ్చే సమాచారం ఎంతో కీలకమని, వారు అందించే సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

**బైట్ 2.........**

సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పై  దేశ ప్రజలు దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సౌరశక్తి, పవన శక్తులను వినియోగించటంలో గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, మహారాష్ట్ర లతో సహ అనేక రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.  మన భవిష్యత్ బాగుండాలంటే విద్యుత్ ను పొదుపు చేసి సంప్రదాయ ఇంధన వనరులను సంరక్షించుకోవాలని ఆయన అన్నారు.

**బైట్ 3..........**

ధర్మాచరణ, దు:ఖ విముక్తి, కరుణ, నైతిక జీవనం గురించి గౌతమ బుద్ధుడు ప్రబోధించారని, బుద్ధుడి ప్రబోధాలు సార్వకాలీనమైనవని ప్రధానమంత్రి అన్నారు. మే 1 వ తేదీన వైశాఖ పౌర్ణమి నాడు బుద్ధ జయంతి జరుపుకోనున్న సందర్భంగా ఆయన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్య జీవనంలో శాంతి, ప్రేమలను పెంపొందించుకుంటూ అహింస మార్గంలో పయనిస్తూ జీవితాలను ఆనందప్రదం చేసుకోవాలనే బుద్ధుడి ఉపదేశాన్ని మనం అనుసరిద్దామని మోదీ అన్నారు.

**బైట్ 4..........**

వర్తమాన కాలంలో సాంకేతికత నిత్య జీవితంలో భాగమైందని, వాటిని మనం ప్రతిభావంతంగా అనువర్తింప చేసుకోవటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని నరేంద్ర మోదీ అన్నారు. భారత జాతీయ ఆర్కైవ్స్ 20 కోట్లకు పైగా అమూల్యమైన దస్తావేజులను డిజిటలైజ్ చేసి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన చెప్పారు. ఇవి ఎంతో అమూల్యమైనవని, ఈ ప్రతులు గత చరిత్ర వైభవాన్ని ఆవిష్కరిస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్ 5.........**

నేటి బాలలే రేపటి పౌరులు బాలబాలికలు నిరంతరం సరికొత్త విషయాలు నేర్చుకోవాలనే జిజ్ఞాసను పెంపొందించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విద్యార్థులు తమ వేసవి సెలవుల కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**బైట్ 6.........**

ప్రకృతికీ - సమాజానికీ -నిరంతర బాంధవ్యం కొనసాగుతోందని, ప్రకృతిని అర్థం చేసుకొని ఆ ప్రకృతితో సామరస్యంగా ప్రవర్తిస్తే, జీవనగమనం సులభసాధ్యం అవుతుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ రోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో పక్షుల, వన్యప్రాణుల సంరక్షణ ఆవశ్యకతను ప్రస్తావించారు. ఈ సందర్భంగా గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు సంబంధించిన అంశాలను ఆయన పేర్కొన్నారు.

**బైట్ 7.........**

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES..........**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారమవుతుంది.

**కిషన్ రెడ్డి**

"2047 వికసిత్  భారత్" సాకారానికి జనగణన ముఖ్య భూమిక పోషిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి మన దేశాన్ని సమ్మిళిత అభివృద్ధి, సమాన అవకాశాలు, బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటానికి ఉపకరించే అంశాలను ఈ జనగణన ప్రతిఫలిస్తుందని ఆయన అన్నారు.

**బైట్** ..........

.......డెస్క్

**ప్రజావాణి**

ప్రజావాణి సేవలను మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలకు విస్తరింప చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ ఆర్జీలను స్వేచ్ఛగా సమర్పించే వ్యవస్థను తీసుకురావాలని, ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్ ఫామ్ ను, నోడల్ అధికారులను ఏర్పాటు చేయాలని సూచించారు.

......డెస్క్

**పౌర సరఫరాలు**

రాష్ట్రంలో పెట్రో  , డీజిల్, ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని, వీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

.....డెస్క్